ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
మంగళవారం 1 జూలై 2025 పేజీలు : 10


# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 142 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.


# ఐక్య ఉద్యమానికి జర్నలిస్టులు సిద్ధం కావాలి

నిరుపేద జర్నలిస్టుల కోసం జరుగుతున్న ఉద్యమం ఆగేది కాదని సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగుతుందని తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్ అన్నారు. చిన్న, పెద్ద మధ్యతరహ ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా యూట్యూబ్ ఛానల్, కేబుల్ చానల్స్ మెయిన్ స్ట్రీమ్ ఛానల్స్ అనే తేడా లేకుండా అందరం కలిసి పోరాడితే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు.



# మట్టి తీస్తేనే.. నీరు

## తొలగని చిక్కులు.. సాగునీటికి అడ్డంకులు





సాగునీటి కాలువలు అధ్వానంగా మారాయి. వేసవిలో వాటిని బాగు చేయకపోవడంతో సాగునీటికి అడ్డంకులు ఏర్పడుతున్నాయి. కొన్ని చోట్ల తూములు, డిస్ట్రిబ్యూటరీల షట్టర్లు దెబ్బతిన్నాయి. మరికొన్ని చోట్ల జమ్ము, చెట్లు పెరిగాయి. నీరు సాఫీగా వెళ్లక ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి



**మహబూబ్ నగర్ జూన్ 30 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 142 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ప్రజావాణికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మండల ప్రత్యేక అధికారులు గురుకుల పాఠశాలలు,వసతి గృహాలు తనిఖీ చేయాలి-ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలి మండల ప్రత్యేక అధికారులను ఆయా మండలాల్లో ప్రతి వారం గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు,కె.జి.బి. వి.లు, ఆంగన్ వాడి లు తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు ఎం.పి.డి. ఓ లు, తహశీల్దార్ లు, మండల అధికారులతో పర్యవేక్షణ చేయాలని సూచించారు. సోమవారం ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశం లో మాట్లాడుతూ పథకాలు అమలు, అంగన్ వాడి లలో సౌకర్యాలు, గురుకుల పాఠశాలలు,హాస్టళ్లు,ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు, పరిశుభ్రత, తదితర కార్యక్రమాలు పర్యవేక్షించి రిపోర్ట్ చేయాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీన్ 2025 కార్యక్రమం కింద గ్రామాలకు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించేలా సిటిజన్ ఫీడ్ బ్యాక్ అప్ ద్వారా తెలిపేలా అవగాహన కలిగించాలని అన్నారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఆప్ ద్వారా ఇప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, డి.ఆర్.డి. ఓ నర్సింహులు, జడ్.పి. సి.ఈ. ఓ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు కు ఘనంగా పదవీ విరమణ

**ఆత్మీయ సన్మాన కార్యక్రమం**

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా అధికారులు, రెవెన్యూ ఉద్యోగులు, బంధు మిత్రులు**




**మహబూబ్ నగర్ జూన్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి ) సోమవారం** పదవీ విరమణ పొందిన రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావుకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ ప్రతీ ఉద్యోగికి తప్పనిసరి అని గత రెండు సంవత్సరాలుగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా సేవలందించి అందరి మన్ననలను పొందారని, వారి సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. వృత్తి పట్ల నిబద్ధత,అంకిత భావం తో విధులు నిర్వహించారని, రెవెన్యూ శాఖ లో ముఖ్యంగా జిల్లాలో వారు అందించిన సేవలు మరువలేనివి అని అన్నారు. అందరి అధికారులు,ఉద్యోగుల మన్నన పొందిన వ్యక్తి అని అని అభినందించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా అధికారులు, టి.జి. ఓ,టి.ఎన్.జి. ఓ నాయకులు తహశీల్దార్ లు, రెవెన్యూ ఉద్యోగులు అదనపు కలెక్టర్ తో కలిసి పనిచేసిన వారి అనుభవాలను పంచుకున్నారు . శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆన్నారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, గద్వాల్ అదనపు కలెక్టర్ రెవిన్యూ వి.లక్ష్మీ నారాయణ, డి.ఎస్.పి.వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, బంధు మిత్రులు,రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మట్టి తీస్తేనే.. నీరు

శ్రీరంగాపురం రంగసముద్రం జలాశయం కింద ఉన్న డీ-16 కాలువలో ఒక చోట మట్టి కూలి నీరు ముందుకు వెళ్లడం లేదు. ముందు ఉన్న రైతుల పొలాలకు నీరు సరిగ్గా అందడం లేదు. ఎక్కువ చోట్ల లైనింగ్ దెబ్బతింది. కాలువలో ఏపుగా జమ్ము, చెట్లు పెరిగాయి. ప్రస్తుతం కాలువకు ఇరువైపుల సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. మరమ్మతులు చేయించి ఆయకట్టుకు నీరందించేలా చూడాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై ఏఈ అక్షయ్‌కుమార్‌ను వివరణ కోరగా.. కాలువ మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపామని తెలిపారు. మంజూరైన వెంటనే పనులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. సరళాసాగర్ జలాశయం ప్రధాన ఎడమ కాలువ షెట్టర్‌తో పాటు డిస్ట్రిబ్యూటర్ల షెట్టర్లు దెబ్బతిని వదేళ్లు అవుతోంది. నేటికీ బాగు చేయడం లేదు. ఎడమ కాలువ ద్వారా మండలంలోని ఆయా గ్రామాల పరిధిలో 1,600 ఎకరాల ఆయకట్టు సాగవుతోంది. సరళాసాగర్ జలాశయం ప్రధాన ఎడమ కాలువకు రెండు షెట్టర్లు ఉండగా అందులో ఎడమ వైపు ఉండే షెట్టర్ రాడ్డు ఒరిగింది. బేరింగులు చెడిపోవడంతో నిత్యం నీరు లీకేజీ అవుతోంది. 4, 6, 8ఏ, 15, 15ఏ, 18 డిస్ట్రిబ్యూటర్లకు ఉండే షెట్టర్లు దెబ్బతినడంతో సాగునీరు పంట పొలాలకు అధికంగా వెళ్లి అక్కడి నుంచి వాగులోకి చేరుతున్నాయి. మండలంలోని ఎర్రగట్టు సమీపంలో రామన్‌పాడ్-అజ్జకొల్లు గ్రామాల ఆయకట్టుకు సమానంగా సాగునీరు వెళ్లే బైఫరికేషన్ వద్ద గుర్తుతెలియని వ్యక్తులు షెట్టర్‌ను తొలగించి మరోచోట పడేశారు. ఈ విషయమై ప్రాజెక్టు ఏఈఈ ప్రమోద్‌కుమార్‌ను వివరణ కోరగా షెట్టర్లకు మరమ్మతులు చేపట్టేందుకు రూ.8.25 లక్షలు అవసరం అవుతాయని అంచనా

## అనుమతి లేని నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి

విద్యా వ్యాపారం చేస్తున్న నారాయణ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి

పుస్తకాలు అమ్ముతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న పట్టించుకొని అధికారులు

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు




**మహబూబ్ నగర్ జూన్ 30 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నారాయణ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని, విద్యాశాఖ నిబంధనలు పట్టించుకోకుండా అనుమతి లేకుండా పాఠశాల నిర్వహణ చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తు పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న నారాయణ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏనుగొండ లోని నారాయణ పాఠశాల ముందు ధర్నా చేపట్టడం జరిగింది. పుస్తకాలు అమ్ముతున్నారని డిఈఓ, ఎం ఈ ఓ కి సమాచారం ఇచ్చిన పట్టించుకోకుండా స్పందించలేదన్నారు. నారాయణ పాఠశాలలు రాష్ట్రవ్యాప్తంగా మరియు మహబూబ్ నగర్ జిల్లాలో నారాయణ విద్యా సంస్థలలో ఎలాంటి ప్రభుత్వాల అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలు బుక్కులు, పెన్నులు, షూ, టై వంటి అక్రమంగా అమ్ముతూ లాభార్జన ధ్యేయంగా నడిపిస్తున్నారని అన్నారు. జీవో 1,10,92,42.. లను ఉల్లంఘించి జిల్లాలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచి, పెంచిన ఫీజులను నోటీస్ బోర్డ్ లో పెట్టకుండా, స్మార్ట్ పేర్లను జోడిస్తూ, గ్రౌండ్, నిబంధనలకు అనుగుణంగా విశాలమైన తరగతి గదులు లేకుండా నడిపిస్తున్నారనీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. జిల్లాలో నారాయణ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా వ్యవస్థను నడుపుతున్నాయని, ఇది విద్యను వ్యాపారంగా మలచే దిశగా తీసుకెళుతోంది. విద్యార్థులు, తల్లిదండ్రులపై తీవ్ర భారం మోపుతోంది కావున వెంటనే అధికారులు మొద్దు నిద్ర వదిలి విద్యా వ్యాపారం చేస్తున్న నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా శాఖ అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే..

**దేవరకద్ర జూన్ 30 ప్రజాజ్యోతి**



మండల పరిధిలోని బస్వాయిపల్లి గ్రామానికి చెందిన కమ్మరి కోటేశ్వరా చారి వైద్యం కొరకు నిమ్స్ ఆస్పత్రికి సీఎం సహాయ నిధి ద్వారా 2,50,000 రూపాయల ఎల్ వో సిని వారి కుటుంబ సభ్యులకు స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి బసవయపల్లి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమానికి జర్నలిస్టులు సిద్ధం కావాలి

- అవసరమైతే పెన్ డౌన్ సమ్మె
- పేద జర్నలిస్టుల ఇళ్లపై 360 డిగ్రీ ప్రయోగం అవసరమా..?
: టీ డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వాకిట వాకిట కుమార్




**మహబూబ్ నగర్ జూన్ 30 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** నిరుపేద జర్నలిస్టుల కోసం జరుగుతున్న ఉద్యమం ఆగేది కాదని సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగుతుందని తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్ అన్నారు. చిన్న, పెద్ద మధ్యతరహా ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా యూట్యూబ్ ఛానల్, కేబుల్ చానల్స్ మెయిన్ స్ట్రీమ్ ఛానల్స్ అనే తేడా లేకుండా అందరం కలిసి పోరాడితే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. ఇప్పటి వరకే జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద టీ డబ్ల్యూ జే ఎఫ్ నిర్వహించిన రిలే నిరాహార దీక్షలు 8 వ రోజుకు చేరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఉద్యమంలో ఇప్పటివరకు భాగస్వాములైన అన్ని ప్రజాసంఘాలు కుల సంఘాలు జర్నలిస్ట్ సంఘాల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 8వ రోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా దివంగత జర్నలిస్టు నరసింహ సంస్మరణ సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కం జనార్దన్ హాజరై నరసింహ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. జర్నలిస్ట్ లు అడుగుతున్నది ఇండ్లు, ఇండ్ల స్థలాలు అనే చిన్న కోరిక అని ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయకుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులు మొహమ్మద్ రఫీ, నేషనల్ కౌన్సిల్ సభ్యులు ఉమామహేశ్వరరావు, ఎం.డి మూయిజ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం గోపాల్, ఫెడరేషన్ ఫౌండర్ మంగళగిరి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివంగత జర్నలిస్ట్ నరసింహ సంస్మరణ సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన నిరసన దీక్షలో వాకిట అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని వివిధ విభాగాలకు చెందిన జర్నలిస్టులు అందరూ ఐక్య పోరాటాన్ని సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అవసరమైతే ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా అందరు కలిసి జేఏసీగా ఏర్పడి పెన్ డౌన్ సమ్మె నిర్వహించడానికి కూడా వెనుకాడ రాదని స్పష్టం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయకుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన ఇళ్ల సాధన డిమాండ్లపై జరుగుతున్న ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలకాలని కోరారు. నిరాహార దీక్షలో భాగంగా ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఈ దీక్షలకు సంఘీభావంగా ఉద్యమం ఉధృతం అవుతుందని హెచ్చరించారు. మహబూబ్ నగర్ జర్నలిస్టులు చేస్తున్న న్యాయపరమైన డిమాండ్ల సాధనలో వాటిని పరిష్కరించాల్సిన పాలకులు ఈ చిన్న విషయాన్ని విస్మరించడం శోచనీయమన్నారు. ఈ దీక్షలో జర్నలిస్ట్ నాయకులు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పసుపుల శ్రీనివాస్, ఆర్టీక్యూ న్యూస్ ఛానల్ ప్రతినిధి రమాకాంత్ రెడ్డి, డిడీ న్యూస్ ప్రతినిధి గోకులం రవి, ఎస్9 ఛానల్ ప్రతినిధి వెంకటేష్, ముందుచూపు ఎడిటర్ తిరుపతయ్య , త్రీ టీ టీవీ ప్రతినిధి రవి కుమార్, నిజం న్యూస్ ఛానల్ ప్రతినిధి బాలరాజు, ఎస్ టి ఆర్ ఛానల్ ప్రతినిధి నిరంజన్, తెలంగాణ కేసరి ప్రతినిధి కృష్ణ, క్యూ న్యూస్ ప్రతినిధి రాఘవేందర్, వీ5 టీవీ న్యూస్ ప్రతినిధి రాము, మిత్ర న్యూస్ ఛానల్ ప్రతినిధి ఎం.వి రమణ, విజయ తెలంగాణ ప్రతినిధి అనిల్ కుమార్ ఆరగిద్ద, ఎం ఏ ఆలీం, రామకృష్ణ, రఘు, ఆనంద్, భాస్కర రావు, సుకుమార్, వేణుగోపాల్ గౌడ్, ఎర్ర నరసింహం, ఎర్ర నర్సింలు, సతీష్, బాలరాజు, ఖాజా మైనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు. ర్దూ జర్నలిస్టుల సంఘీభావం పేద జర్నలిస్టుల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరానికి సోమవారం ఉర్దూ జర్నలిస్టుల సంఘం నాయకులు హాజరై సంఘీభావం తెలిపారు. సీనియర్ జర్నలిస్టులో మొహమ్మద్ జాకీ, మోసిన్ పాషా ఖాదిరి పాల్గొని పేద జర్నలిస్టులకు ఇల్లు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణ న్యూస్ పేపర్ అసోసియేషన్ (జాక్ ) సంఘీభావం.. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చేస్తున్న దీక్షలకు తెలంగాణ న్యూస్ పేపర్ అసోసియేషన్( జాక్ )రాష్ట్ర అధ్యక్షుడు కె విజయరాజు సంఘీభావం. సంపూర్ణ మద్దతు పలికారు. ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం జర్నలిస్టులు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో కూడా జర్నలిస్టులు స్వంత ఇండ్లు కూడా లేకుండా దుర్భర పరిస్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ హెచ్ పి ఎస్ మద్దతు: జర్నలిస్టుల నిరాహార దీక్ష శిబిరానికి సోమవారం లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు హాజరై సంపూర్ణ మద్దతు తెలిపారు. వీరి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో జరిగే ఉద్యమానికి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పూర్తి సంపూర్ణ సహకారం ఉంటుందని పేర్కొన్నారు.

## పదవి విరమణ



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 30:** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం కేంద్రంలో 10వ బెటాలిలో పదవి విరమణ కార్యక్రమం,1990లో కానిస్టేబుల్ గా ఉద్యోగంలో భర్తీ అయ్యి అంచలంచెలుగా ఎదిగి రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ హోదాలో కమతం శ్రీనివాసులు సోమవారం పదవి విరమణ పొందడం జరిగింది.బెటాలియన్ కమాండెంట్ ఎం జయరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఆర్ ఎస్ ఐ కమతం శ్రీనివాసులు తన 30 సంవత్సరాల సర్వీసులో ఎన్నో కఠినమైన ఉద్యోగాలు చేసి ఉన్నత అధికారుల మన్ననలు పొందారు. తన సర్వీసులో ఉత్తమమైన ప్రదర్శనకు గాను ఎన్నో అవార్డులు, రివార్డులు కూడా పొందడం జరిగింది. అదేవిధంగా సోమవారం బంగి అశోక్ బాబు కుక్ పదవి విరమణ పొందడం జరిగింది.గత 30 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ విశిష్ట సేవలనుఅందించినందుకు గాను బెటాలియన్ కమాండెంట్ ఎం, జయరాజు వారిరువురికి శాలువా, పూలమాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీనివాసులు, నరేందర్ రెడ్డి, ఆర్ ఎస్ ఐ లు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు



**కల్వకుర్తి జూన్ 30 (ప్రజా జ్యోతి)** కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో మధ్యాహ్నం వ్యవసాయ పొలంలో నీటి గుంతలో పడి చిక్కొండ పద్మ అనే మహిళ మృతి చెందింది. మృతి విషయాన్ని తెలుసుకున్న ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. మృతురాలి భర్త చిక్కొండ కోటయ్య కు 3000/– రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ దేవాలయ కమిటీ ఛైర్మన్ కొమ్మగోని రవిగౌడ్,మాజీ కో ఆప్షన్ సభ్యులు గుమ్మకొండ బాల్ జంగయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎముక రవి, నాప మల్లయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేందర్, నాయకులు మొక్కాల బాల్ జంగయ్య, పెరుమాళ్ళ శ్రీశైలం, చిక్కొండ శ్రీశైలం, దొక్కా రమేష్, తాడేం పుల్లయ్య, మదన శ్రీను, చిక్కొండ పర్వతాలు, చిక్కొండ వెంకటయ్య, కట్ట రమేష్, మొక్కాల పవన్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ..



**దేవరకద్ర జూన్ 30 ప్రజా జ్యోతి** కౌకుంట్ల మండల పరిధిలోని ఇస్రంపల్లి గ్రామంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశానుసరం కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో భాగంగా బోయ పద్మమ్మ,అబ్దుల్ బీ,ఉల్లి మల్లెమ్మ,ఉల్లి సరోజ, శైక్అది బీ, ప్రొసిడింగ్ వచ్చిన వారికీ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్లానింగ్ మరియు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సలాం ,గొల్ల కృష్ణయ్య , ఉషాన్న, బోయ కురుమన్న, కుర్వ మన్యం, వెంకట్ రెడ్డి, రాజు, వాకిటి కృష్ణయ్య, నర్సింలు, తిరుపతయ్య మరియు గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.